
సిద్దుల గుట్టపై శివాలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి


శివాలయంలో పూజలు చేస్తున్న పసుపుబోర్డు జాతీయ అధ్యక్షుడు పల్లెగంగారెడ్డి


ఆర్మూర్‌టౌన్: సిద్దుల గుట్టపై పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి దంపతులు

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- మహాశివరాత్రి సందర్భంగా విశేషంగా అభిషేకాలు, పూజలు


నందిపేటలోని శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాలు శివనామస్మరణతో మార్మోమోగాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపించారు. భక్తులు శివనామస్మరణ చేస్తూ జాగరణతో గడిపారు. నందిపేట మండల కేంద్రంలోని శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో సాయంత్రం నిర్వహించిన లక్ష దీపోత్సవం ఆకట్టుకుంది. లక్ష దీపాల వెలుగులతో ఆశ్రమ ప్రాంతమంతా ఆకర్షణీయంగా కనిపించింది. – సాక్షి నెట్ వర్క్


బోధన్‌లోని ఆత్మలింగేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో క్యూలైన్‌లో ఉన్న భక్తులు


బోధన్‌లోని ఏకచక్రేశ్వర శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీ ఏకచక్రేశ్వర శివాలయం


డొంకేశ్వర్‌లో శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న భక్తులు


రుద్రూర్ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కమ్మర్‌పల్లి: ఉప్లూర్‌లో బాలరాజేశ్వరస్వామిని దర్శించుకోవడానికి బారులుదీరిన భక్తులు


ఎడపల్లి : జానకంపేటలో శివాలయానికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న భక్తులు


పెర్కిట్ శివ పంచాయతన ఆలయంలో స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు


కమ్మర్‌పల్లి: చౌట్‌పల్లి కోటిలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎంపీ కేఆర్. సురేష్‌రెడ్డి


బాల్కొండ : వెల్కటూర్‌లో శివ పార్వతుల పల్లకీ సేవా నిర్వహిస్తున్న భక్తులు


వేల్పూర్ రాజరాజేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన భక్తులు


పొతంగల్ మండలం మహాదేవుని ఆలయంలో


మోర్తాడ్‌లో శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


బాల్కొండ: కొత్తపల్లిలో..


ఆర్మూర్‌టౌన్: శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో..

ఎత్తిపోయిన టెండర్లు..

- లిఫ్టుల రిపేర్లకు ముందుకురాని కాంట్రాక్టర్లు
- తక్కువ బడ్జెట్‌లో చేయలేమని స్పష్టీకరణ
- టెండర్లు రద్దు చేసిన ఇరిగేషన్ అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): ఎత్తిపోతల పథకాలకు రాకరాక వచ్చిన నిధులు వెనక్కి వెళ్లాయి. రెండేళ్ల క్రితమే బడ్జెట్ వచ్చినా అధికారులు, పాలకుల సమన్వయం లోపంతో టెండర్లు కాస్త ఎత్తిపోయాయి. కొత్త మోటార్ల కొనుగోలు, ఇతర రిపేర్ల సామగ్రి ధరలు పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే నిధులు తమకు చాలవని కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. రేట్లు పెంచితేగాని పనులు చేయలేని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమి లేక ఇరిగేషన్ అధికారులు టెండర్లను పూర్తిగా రద్దు చేశారు. డొంకేశ్వర్ మండలంలో నికాల్‌పూర్, మారంపల్లి ఎత్తిపోతల పథకాలు నడవలేని పరిస్థితిలో ఉండడంతో ఆయకట్టు రైతులే చందాలు వేసుకుని మోటార్లను, పైపు లైన్లను, ప్యానల్ బోర్డులు, ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్లు చేసుకుంటున్నారు. కొత్త మోటార్లతో పాటు అంతర్గత మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని రైతులు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి విన్నవించారు. 2023 మార్చిలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నికాల్‌పూర్ లిఫ్టుకు రూ.87.50లక్షలు, మారంపల్లి లిఫ్టుకు రూ.77లక్షలు మంజూరు చేయగా టెండర్లు నిర్వహించడంలో అధికారులు జాప్యం చేశారు. దాదాపు రెండేళ్లు ఆలస్యం కావడంతో పాత ధరలకు పనులు చేసేందుకు గుత్తేదార్లు ముందుకు రాలేదు. కాగా, ఎస్టిమేషన్ ధరల పెంపు కోసం జిల్లా ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర శాఖకు నివేదిస్తామని ఇరిగేషన్ ఏఈ



ప్రవీణ్ రెడ్డి 'సాక్షి'కి వెల్లడించారు.

ఆయకట్టు రైతుల్లో నిరాశ...

నికాల్‌పూర్ లిఫ్ట్ కింద నాలుగు గ్రామాలుండగా 2,500 ఎకరాలు ఆయకట్టు ఉంది. అలాగే మారంపల్లి లిఫ్ట్ కింద ఐదు గ్రామాలుండగా, మూడువేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. నికాల్‌పూర్, మారంపల్లి లిఫ్టుల్లో మోటార్లు చతికిల పడ్డాయి. మూడింటికి ఒకటి మాత్రమే బాగా పని చేస్తుందని, మిగతావి మొరాయిస్తున్నట్లు రైతులు చెప్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రిపేర్లు చేసుకుని లిఫ్టులను నెట్టుకొచ్చి పంటలకు సాగు నీరును పారిస్తున్నారు.కొత్త మోటార్ల కొనుగోలు, ఇతర రిపేర్లకు నిధులు వచ్చాయని సంతోషంలో ఉన్న రైతులకు టెండర్లు రద్దయిన విషయం తెలియడంతో నిరాశలో కూరుకుపోయారు. యాసంగిలో కూడా మొరాయించే మోటార్లతోనే నీటిని ఎత్తిపోసుకోవాలా అని వాపోతున్నారు. మోటార్లు పూర్తిగా పని చేయకపోతే పంటలకు నీరందక ఎండిపోతాయని రైతులు ఆందోళన నెలకొంది. నాలుగు గ్రామాల పరిధిలో ఉన్న గాదేపల్లి లిఫ్టు పరిస్థితి కూడా దయనీయంగా మారిందని అక్కడి రైతులు పేర్కొంటున్నారు.

ఆకులో శివుని రూపం

- మోర్తాడ్ చిత్రకారుడు మోత్కు రాము సృష్టి



మోర్తాడ్: శివరాత్రి పర్వదినం సందర్భంగా రావి ఆకులో శివుని రూపంను చెక్కిన కళాకారుడు మోత్కు రాము కృషిని అందరూ అభినందిస్తున్నారు. ఆకులో శివుని రూపం వచ్చేలా మోర్తాడ్‌కు చెందిన కళాకారుడు రాము కొంత భాగం కత్తిరించి ప్రదర్శించారు. రాము కళా నైపుణ్యంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నర్సయ్య బుధవారం తెలిపారు. ఆర్మూర్‌లో ఈ నెల 20న జూనియర్, 25న మినీ జూనియర్ విభాగాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చి సబ్ జూనియర్ అండర్–14 విభాగంలో ఎం చందు, కె రోహిత్, పి వర్షిత్, ఎం సుశాంత్, మినీ సబ్ జూనియర్ అండర్–13 విభాగంలో యస్ స్నేహిత్, జి ప్రదీప్, బి హర్షిత్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గజ్వేల్‌లో ఈ నెల 28 నుంచి వచ్చే నెల 2 వరకు జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రిన్సిపా ల్ అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, పీఈటీలు అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

మోపాల్‌లో చిన్నారుల స్వచ్ఛభారత్



మోపాల్:మండలకేంద్రంలోని చిన్నారులు ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అంతకుముందు చిన్నారులందరూ కలిసి యోగా, ధ్యానం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు గౌరవిస్తూ వారికి సహకరించారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ బుధవారం పరామర్శించారు. సిరికొండలో సొసైటీ మాజీ చైర్మన్ రాజపండరి, హుస్సేన్‌నగర్‌లో మోతె చిన్నారెడ్డిని, గడ్కోల్‌లో కుంట గంగారెడ్డిని ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దువ్వూరి సంతోష్‌రెడ్డి, సురేందర్, భూషణ్‌రెడ్డి, రఘువాస్, అన్సర్, సాయిచరణ్, గంగాదాసు, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

పద్మశాలీల మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: పద్మశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహాసభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం నగరంలోని కోటగల్లీ మార్కండేయ మందిరంలో పద్మశాలీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సంఘం 17వ అఖిల భారత పద్మశాలి సంఘం, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహా సభలు మార్చి 9న జరగనున్నాయని, సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి తర్ప అధ్యక్షులు, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

- సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అంకిత్

బోధన్: పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పీవోలు, ఏపీవోల హాజరును పరిశీలించారు. పోలింగ్ నేపథ్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

ఎన్నికల సామగ్రి అందజేత..

ఆర్మూర్‌టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అధికారులకు ఎన్నికల సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజా గౌడ్ మాట్లాడుతూ సబ్ డివిజన్ వ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 16 పోలింగ్ కేంద్రాలు, టీచర్ ఎమ్మెల్సీ కోసం 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 1049 మంది టీచర్ ఓటర్లు, 12,194 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. కార్యాక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణగౌడ్, పోలీసులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రం వద్ద మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్


బోధన్‌లో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

అధ్వానంగా ఉద్యానవనం

- విరిగిన ఆటవస్తులు
- వినియోగంలో లేని మరుగుదొడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


వాకింగ్ ట్రాక్‌పై చెత్తచెదారం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ హౌసింగ్ బోర్డు ఉద్యానవనం అధ్వానంగా మారింది. పార్కులో చెత్త కుప్పలు, విరిగిపోయిన ఆటపరికరాలు, వాకింగ్ ట్రాక్ చెత్తతో నిండిపోయింది. 2018లో టీయూఎఫ్ ఐడీసీ నిధులతో రూ. 50 లక్షల వ్యయంతో ఉద్యానవనం నిర్మించారు. ప్రారంభంలో పచ్చగా, శుభ్రంగా ఉండేది. పెద్దలు చెట్ల నీడన విశ్రాంతి తీసుకునేవారు, వాకర్లు ఆరోగ్యంగా తిరిగేవారు. రోజులు గడిచిన కొద్దీ పార్కు కళ తప్పింది.

చెత్త, చెదారం ముప్పు...

పార్కులో అడుగుపెట్టగానే చెత్తా చెదారం దర్శనమిస్తోంది. వాకింగ్ ట్రాక్ మీద కాగితాలు, ప్లాస్టిక్ బాటిళ్లు కనిపిస్తున్నాయి. వాకింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా అడుగేస్తేనే సరి..లేకుంటే జారిపడాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నారుల ఆటపరికరాలు విరిగిపోయాయి. పిల్లలు సరదాగా ఆడుకోవాలని పార్కుకు తీసుకొస్తే అవి ప్రమాదకరంగా మారాయి. పార్కులో నాటిన చెట్లను కొట్టేయడంతో నీడ లేకుండా పోయింది. బయట ఎండ మండిపోతే, లోపల కూర్చోవడానికి చోటు లేదు. తాగునీటి సదుపాయం కూడా లేకుండా పోయింది. స్వచ్ఛభారత్ మిషన్ కింద నిర్మించిన మరుగుదొడ్లకు తాళం వేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పార్కులో కుక్కలు, పందుల స్వైర విహారం చేస్తున్నాయి. పార్కు మూలల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. వాకింగ్‌కి వస్తే గుండె చెదిరేలా ఉంటుంది. పార్కులో కుక్కలు కనిపించకుండా అధికారులు చర్యలు తీసువాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజూ పార్కుకు వందల మంది వస్తుంటారు. పార్కుపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఓపెన్ జిమ్‌లో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు విరిగిపోయి శిథిలావస్థకు చేరాయి. అధికారులు స్పందించి పార్కులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.




పార్కు బయట మూసి ఉంచిన మరుగుదొడ్లు

ఆట వస్తువులు మరమ్మతులు చేయించాలి

చిన్నారులు ఆడుకునే వస్తువులు పూర్తిగా చెడిపోయాయి. దీంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు. అధికారులు పార్కును సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం. – వనజ, హౌసింగ్‌బోర్డు, ఆర్మూర్

మరుగుదొడ్లు వినియోగంలోకి తేవాలి

పార్కుకు ప్రతినిత్యం వందల మంది వస్తున్నారు. పార్కు బయట ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలి. అధికారులు పార్కులను సందర్శించి సమస్యలను పరిష్కరించాలి. – రాజు, హౌసింగ్‌బోర్డు, ఆర్మూర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	ది డెవిల్స్ చైర్ (తెలుగు) -10.40, రామం రాఘవం (తెలుగు) -1.55, జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు) - 4.30, 7.20, 10.10
స్క్రీన్-2	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) - 10.15, 4.00, 7.10, 10.20, బాపు (తెలుగు)-1.25
స్క్రీన్-3-	జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు)-10.10, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు)-1.00, ఛావా(హిందీ)-4.10, బాపు(తెలుగు)-7.30, తండేల్ (తెలుగు)-10.05
స్క్రీన్-4	బాపు(తెలుగు)-10.30, తండేల్ (తెలుగు)-1.05, సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-4.10, ఛావా (తెలుగు) - 7.10, 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ - 4.30, 10.20
స్క్రీన్-2	ఛావా (హిందీ) -11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్-3	తండేల్ (తెలుగు) - 1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) -10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-2	ఛావా(హిందీ) - 10.00, 7.20, 10.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు) - 1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా - 4.30
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ) - 1.20 తండేల్(తెలుగు) - 4.40, 10.20 బాపు(తెలుగు) - 7.45
స్క్రీన్ -4	ది డెవిల్స్ చైర్ (తెలుగు) - 11.30 రామం రాఘవం (తెలుగు) - 1.45 ఛావా (హిందీ) - 4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు) - 7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా - 10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు) - 11.15, 6.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు) - 2.15, 9.15
నటరాజ్	ఛావా (హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,700	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,710		

– నిజామాబాద్ బిజినెస్